వయ్యారి పాతదైన రోత లోకానికి జాతకాలు చూసే రాక్షసుడొకడు తన వొకానొక రత్నంలాంటి బిడ్డ-

రత్నకుమారిని చలాకీగా చెయ్యిలాగిన నన్ను గమనించి, బిడ్డను గద్దించి-ఏడేడు సప్త సైనికుల కాపలాతో తన వొంటి స్తంభం మేడలో-మొదటి తరగతి ఖైదీగా మార్చేసి, తన చిట్కాలోని చెత్త జీవానొక్కదాన్ని పిలిచి బంగారపు చొక్కా తొడిగి, మొహానికి "బాసికం" కట్టగా—

"నా మనసులో" మనసు ముక్కలై, ఆశలు ఆకాశపుదారులెంటబడిపోగా మిగిలిన 'నా లో రసాలన్నీ మీసాలు దువ్వుకొని తమ తమ అరేబియన్ గుర్రాలమీద "సహారా"లోకి విహారం చేశాయి....!

అతి వాస్తవికంగా చెపుతున్న ఈ సంఘటనకు ఆద్యంతాలు తెలుసుకోవాలనిపిస్తే- ఆరునెలల దూరం వెనక్కెళ్ళి,




అక్కణ్ణుంచి. అడుగులు లెక్కబెట్టుకుంటూ ముందుకు నడవాలి

ఎవడైనా - "వాడెగో - మొనగా"డనిపించేవాడు-"తూతూ మహంకాళ"ంటూ.. లోకంలోని ధనరాశి నంతా ప్రోవుచేసి, ద్రవంలా మార్చేసి, మహా సముద్ర గర్భంలోని మహోష్ణ ప్రవాహపు కాల గర్భంలోని అగ్ని పర్వత అగాధంలోని బిలంలోకి దిగజార్చగలిగితే - మిగిలిన వర్తమానానికి నేనే ఒక గాంధీని. ఒక లెనిన్‌ని. ఒక అబ్రాహాం లింకన్‌ని. భూత కాలాన్ని మూపు నేసుకున్న నమ్మకాల రావులకు - ఒక బుద్ధుడ్ని - ఒక జీసస్‌ని. ఒక మహమ్మద్‌ని- ఒక మేఘశ్యాముడ్ని.

నాలాటి యింద్రనీల గుణాల వ్యక్తి - "నభూతో" అంటే హరుడు తలూపినా నరుడు "నా" అంటాడు.

రత్నకుమారి మాత్రం "నభూతో" అంటూ "న భవిష్యత్" అనుకుంటుందని నా నమ్మకం. నా నమ్మకాలన్నీ "కరెక్టు నమ్మకాల"నే నమ్మకం నాది ఆ నమ్మకానికి ఆధారం రత్నకుమారి నన్ను ప్రేమించడమే!

రాత్రైపుచ్చుకుంటే రాత్రైన్నర యివ్వమన్నది మన జాతి నీతిచంద్రిక. ప్రేమ ప్రేమను ప్రేమించడాన్ని ప్రేమించడంలో తప్పేమీ లేదని గొప్పోళ్ళ వువాచ.

ఇదే అదనుగా వొకానొక దుర్ సుముహూర్తాన నేనూ, నా 'లవ్' టెలిగ్రాఫిక్ కోడ్‌లో కూడబలుక్కొని, మనస్పంచారం చేస్తున్న' ప్రేమ దేవత పురోహితంతో,చంద్రబిలంలోని అవ్వ అక్షింతలేయగా కాల భైరవుణ్ని తీయని బాధకు వారసుణ్ని చేశాం.

* * *

"స్వర్గానికి యిరుకుదారి" అంటూ స్వర్గం చూడని నరకానికి సిద్ధమౌతున్న మూడో అంకె వేసిన మా తాత చెప్పిన ఎల్లిగుర్రం కథలా చూడనిదాన్ని నేను

యుగయుగాలుగా, యువతీయువకుల్ని 'ప్రేమ స్వర్గం' ఆకర్షిస్తోనే వుంది. ఆ దారి పొడవునా అలసిపోయిన చారిత్రక భగ్న ప్రేమికులెందరో కనిపిస్తారు. ఏ కాలంలోనయినా ప్రేమ కథలన్నీ ఒకటే, ప్రేమికుల సమస్యలు మాత్రం ఒకటికావు. 'బంగారు విగ్రహం పాదాలు మట్టిలో' వుంటాయని తెలిపేకథ

# కొత్త రచయిత్రులు



పుట్టింది కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా లోని "యలమర్రు" గ్రామంలో. పెరిగిందీ, స్కూల్ ఫైనల్ వరకూ చదువు సాగించిందీ నిజామాబాద్ జిల్లాలోని బాన్స్‌వాడలో. 195 నుంచి నిజామాబాద్ జిల్లాలోనే వుంటున్నాము. 1966 లో వివాహమైంది శ్రీవారు నాగేశ్వరరావు గారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం. ఇద్దరు అబ్బాయిలు. శ్రీనివాస్, దుర్గాలక్ష్మీప్రసాద్ 8, 9 క్లాసులు చదువుతున్నారు.

కవితలతో కుస్తీ పట్టి, పట్టి, చివరకు రచనలు మొదలుపెట్టాను. ఇప్పటికి కొన్ని కథలు, వ్యాసాలు "ఆంధ్ర సచిత్ర వార పత్రిక", "కడలి" మాసపత్రిక, "ఆంధ్రభూమి" సచిత్ర వార పత్రికలలో ప్రచురితమయ్యాయి. రెండు నవలలు పరిశీలనలో వున్నాయి.

"రచనలు కేవలం కల్పనగా కాకుండా వాస్తవానికి దగ్గరగా వుండాలని, నేటి సమాజంలోని సమస్యలకు రచయితలు సరైన పరిష్కారాన్ని చూపించాలనీ" నా అభిప్రాయం

గృహిణిగా కుటుంబ బాధ్యత నెరవేరుస్తున్న నాకు, ఏ కాస్త తీరిక దొరికినా ఎక్కువగా చదవటం, అప్పుడప్పుడూ రాయడం హాబీలు.

కామినేని కృష్ణకుమారి

---

వర్ణించనుగాక.... నించను. అయితే నాకు పేరయినా తెలియని మా ముత్తాత ముత్తాతకూ తెలియని తాత....తాత....త సాక్షిగా "ప్రేమ నగరానికి యిదుదారి" అని నిర్భయంగా బల్ల బాదగలను.

"వెధవాయ్.... ఎంచక్కా చదువుకోరా సన్నాసీ అంటే యిదట్రా నీ యావకం" అంటూ మీసాల్రాలామ్. థటీజ్ మై ఫాదర్. టైగర్‌లా మొహం చేసుకుంటే ప్రేమ ప్రేమను ప్రేమగా ప్రేమించేయడానికి— "బలుసాకు" తినైనా బ్రతకాల్సిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా రత్నకుమారీ సమేతంగా టైగర్ మార్కు "ఫైర్" అలా పరుగెత్తాను.

దారి గుడ్డిగా వున్నాడు.

పరిగెత్తుతున్న మమ్మల్నిచూసి మూ దేవతో పిలుస్తూంది. ముళ్ళతుప్ప నవ్వాడు. రెల్లుదుబ్బ వెక్కిరించాడు. దేవదారు సపరివారంగా రోదించాడు. నెలయేటిలోని గులకరాయిలా గాలి గరగరమన్నాడు. ఎండుటాకులు గణగణా మ్రోగారు.

రత్నకుమారి ఆగింది. "ఆయాసం, బరువుగా వుంది కాసేపు దింపుకునేదా ?" అంది.

నేను వెనుకా ముందు లాడుతూ వెనుకా ముందులు పరికించాను.

దాపులోని పుట్టలోంచి కిరీటం ఒకటి తొంగిచూసింది. ఆ కిరీటం చూడ ముచ్చటగా వుంది. వజ్రాలు, వైఢూర్యాలు, ముత్యాలు, గవ్వలు, నునుపురాళ్ళు పొదిగినట్టుగా వుంది. మహమ్మదీయ యుగంలోని మోసకారి యెవడో చూపిన దర్పానికి దర్పణంగా వుంది.

కిరీటం గాద్గద్యంగా "దేఖో బాయ్.... ప్రేమనగరం మహా ఘోరం. అక్కడున్నది అపూర్వ చింతామణి అక్కు. పీచే మూవ్...." అంది.

"నేను నపుడ్ని, యితరుల నమ్మకాలను మన్నించే వాడ్ని కాదు-" అన్నాను. ఎదవీధిని తెల్లచారల పులి గంతేసింది.

ఇంకా అన్నాను. "యిక్కడ సాయంత్రాలు మనోజ్ఞంగా వుండటం లేదు యిదంతా సంగీతం లేని పాటకచ్చేరీలా వుంది. అదే నయం - విషాదగీతమయినా వినగలను. పోనీ నన్ను" - అని.

కిరీటం నవ్వాడు. ముసలవ్వలా మూలిగి రోక ముడుచుకున్నాడు.

కొన్ని మైళ్ళు దొర్లిపోయాక - తలవిరబోసుకున్న స్త్రీ - పిచ్చిదానిలా నవ్వుతూ ఎదురయింది.

ఆవిడ కళ్ళు రాచిప్పల్లా వున్నాయి. కాళ్ళు మర్రిఊడల్లా వున్నాయి.

"చెల్లీ.... మీ బావగాని యిటు కనిపించాడా?" అంది రత్నకుమారిలోకి చూస్తూ.

రత్నకుమారి స్త్రీల పతివ్రతల కథల పుస్తకం తీసింది. నాకేసి నవ్వింది.

"ఎవరూ?" నేను, పిచ్చావిడతో

"మిన్న"

నెలకు రు. 1,000/- లు
సంపాదించండి
ఎలక్ట్రిక్ & రేడియో గైడ్
ఎలక్ట్రిక్ మెకానిజం. రేడియో రిపేరింగ్, హోమ్ వైరింగ్, ఫిటింగ్ వగైరా నేర్చుకొంది మరియు తక్కువ వ్యయంతో ఇంటివద్దనే సులభంగా రేడియో కూడా తయారుచేసుకోవచ్చును. వెల : రు. 12/- పోస్టేజి రు. 2/- అదనం. 300 కుటీర పరిశ్రమల గైడ్ రు. 15/- డ్రాయింగ్ మరియు పెయింటింగ్ గైడ్ రు 8/
VANDANA BOOK DEPOT,
ALIGARH

ఏ సచిత్ర వారపత్రికా ప్రవేశపెట్టని విధంగా
ఆఫ్‌సెట్ ముద్రణతో!
మీకు నచ్చే శీర్షికలు/ఇంకా కథలతో
ఇంటింటికీ
ఆనందజ్యోతి
ఆనందజ్యోతి
సచిత్ర వారపత్రిక
త్వరలో...
కొత్త సీరియల్స్
సీరియల్-1
అందగాడు
రచయిత్రి:
మాదిరెడ్డి సులోచన
సీరియల్-2
మేలుకొలుపు
రచయిత:
చివుకుల పురుషోత్తం
ఏజెంట్లు లేనిచోట
ఏజెంట్లు కావలెను!
ఆనందజ్యోతి
P.B. NO. 387. చెట్లబజారు.
గవర్నరుపేట, విజయవాడ-2
DESIGNERS
DIMPLE

## వధువు కావలెను

పర్ చేజర్‌గా నెలకు రూ. 450/- ఉద్యోగం చేస్తున్న 27 సం॥ కాపుకు అందమైన మాతాపితలుగల సుశీల కన్య కావలెను. పట్టింపులు లేవు. దయచేసి ఫొటో పూర్తి వివరాలతో

C/o ఆంధ్రజ్యోతి,

బాక్స్ నెం-1111,

విజయవాడ-10 కు వ్రాయండి.

## చెవుడుకు చికిత్స

చెవినుంచి చీము కారడం, చెవిలో పెద్ద ధ్వని రావడం, చెవుడు లేదా చెవికి సంబంధించిన ఏదేని అనారోగ్యము పూర్తిగా నయము చేయబడును. ధర రు. 20/- పూర్తి కోర్సు రు. 50/-లు ఉపయోగపడనట్లు ఋజువైతే సొమ్ము వాపసు.

BASANT CHIKITSALAYA (DF)
P O Katri Sarai (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!




హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్‌రోడ్, మద్రాసు-17




"మన్నా?.. మన్నెవరు?.."

"ఒరి నీ మతిపరుప దొంగల్ దోలా.. మిన్నే తెలీదట్రా నీకు?"

తెలీదన్నట్లు తల లాడించాయి కళ్లు.

కిసుక్కున నవ్వింది పిచ్చావిడ. "నా పేరు అనార్" అంది.

నా మొహం ప్రశ్నార్థకంగా రూపే సింది. అన్నాను. "నిజం!.... అయితే సలీమ్ ఆ పుట్టలో వున్నాడు...."

అనార్ కి రెక్కలొచ్చాయి.

మజ్నూ ఎదురయ్యాడు.

నా నడక సమర్థునిలా వుంది. అసమర్థుడు నన్నాపాలని మూగ యత్నం చేశాడు.

లైలా వెనుకగా వచ్చింది. ఏదో వాగింది. స్పష్టంగా అంది." యిప్పటిదాకా సంఘానిది తప్పు. యికనుంచీ మీది."

నేను రక్తచారికల చొక్కా, రేగడి మట్టి చారల లాగులోకి దోపి, నడుంమీద దూసేరు తీగలు ముడేశాను. చెవిలో తంగేడుపువ్వు యిరుక్కుంది. పావుకోళ్ళ నాడాలు కీచురాళ్ళలా వున్నాయి. రత్నకుమారి. కుమారి రాయిలా వుంది, తల జడలబర్రె బొచ్చులా వుంది, యవ్వనం ఆవిరై పోతుంది. పాచిమీది పాదంలా ముఖంమీద చమట.

నా చేతిలో బిగుసుక పోతూంది రత్నకుమారి మణికట్టు. దూరం యెదురుగా నడుస్తున్నాడు. కంటి కొనన నలుపూ ఎరుపూ అతుకేసిన పతాకం. పంజరంలోని క్రొత్త రాచిలుకలా వుంది. మొండాలు కొన్ని పతంగాల్లా తేలియాడుతూ తొండాల్లాటి చేతులు వూపుతూ కేరింత లేస్తున్నాయి

అంతా గందరగోళం. రణవాలకం— పుర్రెలూ పుర్రెలూ గొర్రె బొచ్చెళ్ళలా ఢీ కొంటున్నారు. నిషిద్ధ రంగుచీర చుట్టుకున్న రసిక రాజు రాణి సంయుక్త చేయి లాగాడు.

చాలనట్లు మాఘమాసపు గాలి గండభేరుండపు పక్షిలా రివ్వున వచ్చి నా పిరికిట్లోని ధైర్యాన్ని లాక్కుపోయాడు. తీతువు పిట్ట అణువుల మారి రక్తకణానికి అంటుకుంది.

రత్నకుమారి "ఆకలవుతోంది" అంది.

నా ప్రేవులు ప్రేమదేవత వరం కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రకటించి నెల పయిగా పళ్ళరసం త్రాగుతూ నవ్వుతున్నాయి.

"ప్రేమకోసం చావాలి. అదే సిసలైనది" అన్నాను.

"నడవడం ట్రబులవుతోంది" రత్నకుమారి.

"య. దటీజ్ రియల్ లౌ. కష్టాలు పడనిదే సుఖాలు రావు."

"ఎంతకాల మిలా?"

"ప్రేమ్‌నగర్ చేరేవరకు?"

"ఎప్పుడు చేర్తాము?"


"యు సీ! డియర్! జీవితం క్షణభంగురం. ఇక యీ పయనమంటావా? క్షణంలో చాక వొందో వంతు. సహస్రం కావడం కూడా కద్దు. లేదా కొన్ని క్షణాలు పట్టొచ్చు."

"ఇక్కడో మజిలీ చేద్దామా?"

"ఎందుకూ.... డేంజర్?"

"నథింగ్ డేంజర్.... కందమూలాలు

# చదరంగం సత్యనారాయణ



ఒకనాడు ఆబాల గోపాలం అభిమానించిన క్రీడ చదరంగం. ఇప్పుడు యువతరాన్ని బాగా ఆకర్షిస్తోంది. పెద్దలలో సమర్థులున్నా కాలక్షేపానికి ఆడుకొనే ఈ ఆటను చూసి యువతరంలో ఆసక్తి కలిగింది. వీరిలో సమర్థుడైన క్రీడాకారునిగా పేరొందిన యువకుడు చెతరాజుపల్లి సత్యనారాయణ గుంటూరు

## వర్ధమాన క్రీడాకారులు

గాంధీ పార్కులో నాయంకాలం కొందరు చదరంగం ఆడడం చూసి తనుకూడా ఆట నేర్చుకొని అనతికాలంలోనే మేటి ఆటగానిగా, వర్ధమాన చదరంగ క్రీడాకారునిగా గుర్తింపు పొందాడు సత్యనారాయణ

సోదరుడు భావనారాయణ వద్ద చదరంగపు నడక నేర్చుకొన్నాడు. ఆ తర్వాత సత్యనారాయణలోని ప్రావీణ్యతను గుర్తించి, గుంటూరు చదరంగ సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. వి. చావాలి ప్రోత్సాహాన్నిచ్చారు. 16 వ ఏటనే గుంటూరు పట్టణంలో మంచి ఆటగానిగా ప్రశంస లందుకొనడమేగాక ప్రముఖ ఆటగాళ్ళకు సైతం కలవరం కలిగించాడు.

1976 లో గుంటూరు వై. ఎం.సి.ఏ. వారు నిర్వహించిన పోటీలో ప్రథమస్థానంలో గెలుపొందాడు. అప్పటికి సత్యనారాయణ వయసు 20 సంవత్సరాలు మాత్రమే. అదే సంవత్సరంలో కృష్ణా జిల్లా ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించాడు. ఆ తర్వాత గుంటూరు, తెనాలి, నరసరావుపేటలలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర చదరంగం పోటీలలో పాల్గొని విజయాలు సాధించాడు. అదే సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర జూనియర్ చదరంగ ఛాంపియన్‌షిప్‌లో అతనికి ప్రథమ స్థానం లభించింది. గత అయిదు సంవత్సరాలుగా రాష్ట్ర వివిధ ప్రాంతాలలో జరిగిన పోటీలలో పాల్గొని విరివిగా బహుమతులు గెలుచుకొన్నాడు.

1974 లో భువనేశ్వర్, 1977 కొట్టాయం, 1979 హైదరాబాద్‌లలో జరిగిన జాతీయ పోటీలలో తెలుగువారి జట్టులో పాల్గొన్నాడు. ఈ మధ్య హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో "బి" గ్రూపులో పాల్గొని విజయం సాధించి, "ఎ" గ్రూపులో పాల్గొనటానికి తగిన అర్హత పొందిన తెలుగు యువకుడు సత్యనారాయణ జాతీయ చదరంగ రంగంలో కూడా గుర్తింపు కోసం కృషి చేస్తున్నాడు.

—ముకరమ్

---

తిందాం దూర్యయుల్లు పొడుకుందాం..నిద్రపోదాం. వాడు యుసే ?-" రత్నకుమారి.

నా మనస్సంచారంలోని మాటల మూట వెతుకుతుంటే వెనుక కత్తులు కరకర మన్నాయి. ప్రత్యక్షమైనారు

రాక్షసులు - కొండముచ్చు వ్యూహం పన్నుతున్నారు. చేతుల్లో బాణులు.. మొలచుట్టూ బరిసెలు.. పసుగులా నడక.

బలుసాకు ఎక్కడైనా దొరుకుతుంది. క్షణంలో రక్తచారికల చొక్కా తిరగేసి తొడుక్కున్నాను. లాగు విప్పేసి గోచి పెట్టుకున్నాను. రత్నకుమారిని భుజానికి చుట్టుకొని కాళ్ళను కరుస్తున్న కీచురాళ్ళను తొక్కుతూ, నవ్వుతూ.... వడిగా.... వడివడిగా.... పరుగెడిగా....

రాక్షసులు 'ఒలంపిక్ ఛాంపియన్స్' వస్తున్నారు. నా శక్తి పెద్దదయింది. ఎదురుగా వున్న అగాధంలోకి రత్నకుమారిని విసిరేసి, లాఘవంతో మేఘాలను అందుకున్నాను.


హిమాలయాలను అధిరోహించి అగాధ గర్భంలోకి చూశాను.

రాక్షసులు రత్నకుమారిని పట్టుకున్నారు రెండుచేతులూ విరిచి కట్టేసి. పాడెమీద పడుకోబెట్టి, పల్లకిలా మోసుకపోతున్నారు.

నా ఆశ వెన్నంటింది. దారి భయంగా వున్నాడు. మరణశయ్యమీదనున్న అరడజను పెళ్ళికాని అందమైన ఆడపిల్లల నిర్భాగ్య తండ్రిలా వుంది మనోవీధి. వురిపై మంచం వెలుపల మంత్రాలు నేను వేస్తున్న మొగోడిలా వుంది హృదయం. నూట పదహారు తెలుగు సినిమాలోలా పడుతున్నాయి పాదాలు.

రత్నకుమారి పిన రాక్షసుడు: వాడి యిల్లు వెండిది. ఆసనం బంగారపుది. మొహంనిండా నల్లని ముత్యాలు గుడ్లగూబ కనుగుడ్లలా వుంటాయి. వాడు తినేది వజ్రాలు, వజ్రంకోసం విషం యిచ్చినా పుచ్చుకుంటాడు.

రత్నకుమారి నవనీత భుజాల్ని ముద్దు



చేతులతో నిమురుతూ "కూనా! నీ పేమను ఎగసికం చేట్టంకాము. మనది రాచ్చస జాతి. మనది రాచ్చస నీతి. మనకీ పేమలమ్మకీ దుడ్లకాడ పేసీ ఎగిసింది. పేమలమ్మ మొత్తం దేశానికి పెద్దార-వున్న నల్ల చొక్కా-లని కట్టుకొని, నా మీద కేసు బనాయించింది. గిదంతా సూసుకుంటే నిన్నెట్టా పేమలమ్మకి కోడల్ని సేసేది?

ఇంగదట్టా వుందా? ఆ పోరడూ సేరావు డేం కాదు. నాగ్గెట్టా తెల్సంటవా? ఇనుకో! ఎంటికలు నరసినయ్ నాకు.... యినం సెప్ప. మంచోడెంట లచ్చుం టుంది. దానెంటనే దేవరుంటుంది. సర్నా?" అన్నాడు.

రత్నకుమారి నోట్లో గుడ్డలున్నాయి. గుడ్డలు తీసేయమని గుడ్లురిమి చూసింది.

రాక్షసుని యింటి ముందున్న కొండ ముచ్చును చూసి ముందుకు వెళ్ళలేక వెను దిరిగి దాపులోని సరివిచెట్టెక్కా-ను. రత్న కుమారి ఏదో చెపుతూంది.

సరివి చెట్టుకు నీళ్ళు రాక్షసుడు పోశాడు. సరివి చెట్టుది కుక్క-బుద్ధి. నా వాసన గిట్టక విసిరికొట్టింది.

"నరుకు నరుకు. నాయాల్ని నరుకళ" రేడు అరిచాడు.

రాక్షస కింకరమూక మరుగుజ్జుల్లా పరి గెత్తుకొచ్చారు. నా రెండుకాళ్ళూ పట్టు కొన్నారు.

"ఎవరు నువ్?"

"పృథ్వీరాజు మనమడ్ని?"

"ఇక్క-డి కెందుకొచ్చావ్?"

—చెప్పాను.

"ఆఁ" తోడేళ్ళలా అరిచారు.

నాకు భలే నవ్వొచ్చింది. మంచుశిఖరం యెక్కి-న నాపై చన్నీళ్ళజల్లు.

పెద్దపులిలా గాండ్రు మన్నాను.

తగ్గండి.... మీ తోకలు ముడుచుకోండి. మీ అర్థరహిత వ్యర్థ ప్రేలాపనలకు దడిసే సెంచరీ కాదిది. మీది పిలకజుట్టు యుగం- మాదో హిప్పీజుట్టు యుగం. మీది ప్రజా సామ్య మవుతే మాది ప్రేమ సామ్యం.... ప్రేమను ప్రేమించిన, ప్రేమ ప్రేమచే. ప్రేమించబడిన ప్రేమను ప్రేమిం చేయడం- మా పోలసీ.... అండర్‌స్టాండ్! బైదిబై వినండి.... మమ్మల్ని వేరు చేశారో మీ అందర్నీ చంద్రమండలం మీద సమాధిచేస్తాను." అన్నాను.

నా వాగ్ధోరణికి రాక్షసరేడు ముగ్ధు డయ్యాడు. నా రెండుచేతులూ పట్టుకొని "సారీ-అల్లుడూ" అంటూ రత్నకుమారిని నా చేతుల్లో పెట్టి - "హరీ" మన్నాడు — అనంత భోగభాగ్యాలకు నేను "యాటో మాటిక్"గా అధిపతి నైపోయాను.

వారం రోజులు అక్క-డే వుండి. రాజ్య భారాన్ని మరొక రాక్షసుని మీద వుంచి "హనీమూన్"కని — సహారా మీదుగా ఎగురుతున్నపుడు —

నా ప్రక్క-నే మురిపాలు పోతున్న రత్నకుమారి ముగ్ధస్వరంతో.

"మకాం ఎక్క-డ?" అంది.

సూపర్ డీలక్స్ లవ్ గార్డెన్స్‌లో...."

"అదెక్క-డ?"

"మూన్‌లాండ్‌లో."

"అక్క-డా?" ఆశ్చర్యంగా చూసింది రత్నకుమారి

"ఏం వుండకూడదా? ఓసీ పిచ్చి మొగమా."

"అబ్బే అలాగని కాదు.... ఎలా వుండటం అని?"

"అంటే....?"

"మీకు ఉద్యోగం లేదుగా?"

*       *       *

చెంపమీద నిప్పును తాకించినట్టుగా త్రుళ్ళిపడ్డాను. నేను అనుకొన్న టెలిఫోన్ స్తంభంలో ఏదో రణధ్వని.

ఫర్లాంగు దూరంలో మంగళవాయిద్యాల మధ్య చుక్క-లా కూర్చున్న రత్నకుమారి నిర్లిప్తంగా తల వంచుకుంటుంటే- ఎవడో ముక్కూ- మొహం తెలియని బంగారపు చొక్కా- వురి ముడేస్తున్నాడు.

ఎవరో అంటున్నారు. "గట్టిగా వెయ్ రోయ్."

కిలకిలలు కిచకిచలు. కోతి మొహాలూ వాళ్ళూ. వుక్క-పోతగా వుంది. నెమ్మదిగా మంగళ వాయిద్యాలకు దూరంగా అడుగు లేస్తూ. జేబులోని రత్నకుమారి రాసిన ఉత్తరాల కట్టని కిరాణాకొట్లో అమ్మేసి- సిగరెట్లు కొనుక్కు-న్నాను. ★

వనితావని

# సులువులు

ప్రెషర్ కుక్కర్ లోపల నల్లబడకుండా ఉండాలంటే ప్రతిరోజూ వాడేటప్పుడు గిన్నెల అడుగున పోసే నీళ్ళలో వాడి పారే సిన నిమ్మకాయ చెక్క-లు రెండు వెయ్యండి. కొత్త కుక్క-ర్‌లాగ వుంటుంది తెల్లగా.

*       *       *

చేతులు మురికిపోయి శుభ్రంగా వుండా లంటే వాడిన "టీ" గుంతను ఉపయోగించండి.

*       *       *

ఏ రకమైన సూపులైనా చేసేటప్పుడు రెండు చెమ్చాల దార్లీ నీరు కలిపితే రుచిగా వుండటమేకాక మంచి ఆరోగ్యకారి కూడా.

*       *       *

ఉల్లిపాయను అడ్డుగా కోసి అట్లపెనంపైన రాస్తూ దోసెలు పోసుకుంటే చెడకుండా చక్క-గా వస్తాయి.

*       *       *

కొత్త పోస్టలు స్టాంపులు అశ్రద్ధవల్లో పొరపాటువల్లో ఒకదానితో ఒకటి అంటుకుపోతే వాటిని రెండు కాగితాల మధ్య పెట్టి ఒక్క-సారి ఇస్త్రీపెట్టెతో వేడిచేస్తే బాలు విడిపోతాయి.

*       *       *

ఏప్రోప్ లాంటివి అతిగా తింటే వాటివి కక్కించటం చాలా ముఖ్యం. గ్లాసెడు వెచ్చని నీళ్ళలో రెండు పెద్ద చెంచాల వుప్పు వేసి త్రాగిస్తే పిల్లలకి వాంతి అవుతుంది.

*       *       *

తలలో పేను కొరికితే అసహ్యంగా పెద్ద పెద్ద మచ్చలేర్పడతాయి దానికి ముద్ద మందార పువ్వు బాగా రుద్దితే కొన్నాళ్ళకి తగ్గిపోతుంది.

పంపినవారు :

అంగర శ్రీదేవి, విశాఖపట్నం

